

విదేశీ వైద్యులను సన్మానిస్తున్న ఛైర్మన్ మల్లికామోహన్‌దాస్

# 'మియాట్'లో అంతర్జాతీయ సదస్సు



వైద్య పరికరాల స్టాళ్లు

**చెన్నై, న్యూస్ టుడే:** నగరంలోని మియాట్ ఆసుపత్రి 'ఏరోటిక్ ఎనురిజం' (బృహద్ధమని ఉబ్బుట)కు సంబంధించి అంతర్జాతీయ సదస్సును శుక్రవారం నిర్వహించింది. పలు దేశాలకు చెందిన 15 మందితోపాటు దేశవ్యాప్తంగా 250 మంది వైద్య నిపుణులు హాజరయ్యారు. గౌరవ అతిథిగా వేలూరు క్రిస్టియన్ వైద్య కళాశాల కార్డియోసర్జన్ విభాగ విశ్రాంత ఆచార్యులు జయరాజ్ జ్యోతి ప్రజ్వలన చేశారు. మియాట్ ఆస్పత్రి ఎండీ పద్మశ్రీ ప్రొఫెసర్ పీవీ మోహన్‌దాస్, ఛైర్మన్ మల్లికామోహన్‌దాస్, నిర్వాహక కార్యదర్శి డాక్టర్ కె.మురళీ తదితరుల ప్రసంగించారు. ఈ సదస్సు శనివారం కూడా కొనసాగనుంది. కార్యక్రమంలో భాగంగా పలు సంస్థలు తమ ఉత్పత్తులతో స్టాళ్లను ఏర్పాటు చేశాయి.